
# గోడలు, గేటు వెంటనే తొలగించాలి

▪ ఆదేశించిన డీపీఓ యాదయ్య



నార్సింగి, జనవరి 7 (సిరి న్యూస్) : రైతులకు సరైన దారి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వెంచర్ నిర్వాహకుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని డీపీఓ యాదయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శంఖాపూర్ లో ఇటీవల రైతులు తమ వ్యవసాయ భూములకు పోనివ్వకుండా శ్రీకర హౌసింగ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ ఏర్పాటు చేసిన వెంచర్ లో అడ్డుగోడలు, గేటు ఏర్పాటు చేశారని, తమకు తగిన న్యాయం చేయాలని డీపీఓ కు వినతి పత్రం అందజేశారు. సమస్య పరిష్కారం కాకపోవడం తో రైతులు రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. స్థానిక తహసీల్దార్ గ్రేస్ బాయి, ఎస్ఐ బీమరి సృజన వెంచర్ నిర్వాహకులతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా గేటు తాళం చెవులు రైతులకు అందజేసి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు. ఇది జరిగి వారం దాటినా రైతులకు శాశ్వత పరిష్కారం లభించక పోవడం తో స్థానిక విలేఖరులు డీపీఓ యాదయ్య ను జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో సంప్రదించి సమస్య గురించి ప్రశ్నించారు. వెంచర్ కు సంబంధించిన పత్రాలను పరిశీలించిన డీపీఓ ఆ వెంచర్ పై డీటీసీపీఓ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఓపెన్ వెంచర్ గా అనుమతులు పొందారని, దానికి విరుద్ధంగా అడ్డుగోడలు, గేటు అక్రమంగా ఏర్పాటు చేశారని వాటిని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని డీ.ఎల్.పీ.ఓ యాదయ్య, నార్సింగి ఎంపీడీఓ వంగా ప్రీతీ రెడ్డి, శంఖాపూర్ పంచాయతీ కార్యదర్శి మౌనిక లకు ఆదేశించారు. డీపీఓ ఆదేశాలపై అధికారులు వెంటనే స్పందించి అనుమతులకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన గోడలు, గేటు రెండు రోజులలో తొలగించాలని లేకపోతే పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీసును వెంచర్ గేటు పై అంటించారు.



మండలంలో ఏమైనా సరైన అనుమతులు లేకుండా వెంచర్లు నిర్వహించినా, పంచాయతీ కు సంబంధించిన సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని డీపీఓ అన్నారు.

# బీఆర్ఎస్ చౌకబారు రాజకీయాలు మానుకోవాలి

- సర్పంచ్‌ల మద్దతుతో ఈ నెల 2న కౌడిపల్లి సర్పంచుల ఫోరం ఏర్పాటు
- బీఆర్ఎస్‌కు సర్పంచ్‌ల మద్దతు ఉంటే ముందుగానే ఎందుకు ఫోరం పెట్టలేదు
- వారం రోజుల తర్వాత బిఆర్ఎస్ సర్పంచుల ఫోరం ఏమిటి
- నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను నా మద్దతు కృష్ణ గౌడ్ కే
- జాజి తాండ సర్పంచ్ కాట్రోత్ శోభ హరి సింగ్
- ప్రలోభాలకు గురిచేసి ఫోరం చేయడం ఎంతవరకు సబబు
- కాంగ్రెస్ అధ్యక్షుని అసమర్థతతోనే
- పార్టీకి ద్రోహం చేస్తే కన్నతల్లికి చేసినట్టే
- కౌడిపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మెదక్ జిల్లా సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్



బిఆర్ఎస్ పార్టీ దిగజారుడు రాజకీయాలను మానుకోవాలని మండల సర్పంచ్ల ఫోరం కు పూర్తి సర్పంచుల మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉందని ఈనెల 2 న పూర్తిస్థాయిలో సర్పంచుల మెజారిటీ మద్దతుతో మండల సర్పంచుల ఫోరం ఏకగ్రీవంగా నిర్వహించాం కానీ కావాలని దురుద్దేశంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొందరు కాంగ్రెస్ సర్పంచులను భయభ్రాంతులను గురిచేసి పోరం మద్దతుకు తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ వక్రబుద్ధి చూపిందని కౌడిపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మెదక్ జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సమావేశానికి జాజి తాండ సర్పంచ్ కాట్రోత్ శోభ హరి సింగ్ హాజరై తన పూర్తి మద్దతు కృష్ణ గౌడ్ కి ఉందని గతంలోనూ కృష్ణ గౌడ్ కి మద్దతు ఇచ్చానని బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అసత్యమని ఆమె అన్నారు. కాంగ్రెస్ యువ నాయకులు పోచయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ సర్పంచ్ కాట్రోత్ శోభ హరి సింగ్ ను బిఆర్ఎస్ ఫోరంలో లేకున్నా ఆమె పేరును ప్రకటించడం సరికాదని హెచ్చరించాడు. ఇలాంటి నీచ రాజకీయాలకు బిఆర్ఎస్ పాటు పడొద్దని సూచించాడు. కాంగ్రెస్ కొత్త చెరువు తండా సర్పంచ్ మూడ్ దన్ సింగ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ సర్పంచులను భయభ్రాంతులను గురిచేయడం సరికాదని బిఆర్ఎస్ సర్పంచులకు సరైన ఫోరం ఉంటే ముందుగానే ఎందుకు ప్రకటించలేదని ఆయన ప్రశ్నించారు.ఈ ఈ సందర్భంగా జిల్లా సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా సర్పంచ్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయి మద్దతుతో సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నన్ను ఎన్నుకోవడం జరిగిందని తర్వాత వారం రోజులకు బిఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ సర్పంచులను భయభ్రాంతులకు గురిచేసి మరో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుని ఎన్నుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలకు నాయకులు పాల్పడవద్దని హితవు పలికారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందరు పార్టీకి ద్రోహం చేస్తున్నారని అధిష్టానం గుర్తించి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. దీనికే ఇంత రాజకీయం చేస్తే వచ్చే ఎన్నికల్లో ఇలా జరిగితే పార్టీకి తీవ్ర నష్టం ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో జాజితాండ సర్పంచ్ కాట్రోత్ శోభ హరి సింగ్, కొత్తచెరువు తండా సర్పంచ్ మూడ్ ధన్ సింగ్ నాయక్, కౌడిపల్లి ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్మాయిపేట మల్లేశం , పోచయ్య కౌడ శ్రీనివాస్ గుప్తా, రమేష్ గౌడ్ , ఐచ్చలి నాగరాజు ,రాగుల భూమయ్య పటేల్ , వెంకటేశ్వర రావు,

# భీమ్లా తండా గ్రామపంచాయతీ అభివృద్ధికి పూర్తి సహకారాలు అందిస్తా

▪ సర్పంచ్ కేతావత్ లక్ష్మీ దుర్గ్య నాయక్



శివంపేట్ జనవరి 7 (సిరి న్యూస్) :శివంపేట్ మండలంలోని భీమ్లా తండా గ్రామపంచాయతీ పరిధిలో గల శంకర్ తండాలో గత కొన్ని నెలలుగా మంచినీటి సమస్య ఉండటం వల్ల తండావాసుల ద్వారా విషయం తెలుసుకున్న భీమ్లా తండా సర్పంచ్ కేతావత్ లక్ష్మీ దుర్గా నాయక్ సుమారు 30 వేల రూపాయల బోర్ మోటర్ స్టార్టర్ పైప్ కేబుల్ అందజేయడం జరిగింది. అడిగిన వెంటనే ఇప్పించిన కేతావత్ లక్ష్మీ దుర్గ నాయక్ తండవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమ్లా తండా మాజీ ఉపసర్పంచ్ బానోత్ విట్టల్ నాయక్ ,పాతులోత్ రవి,భాస్కర్,మాలోత్ జైల్ సింగ్ కేతావత్ వినేష్, మాలోత్ నర్సింగ్, దేవేందర్,శ్రీ సేవాలాల్ జగదాంబ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డిసెంబర్ 7 (సిరి న్యూస్) : విద్యుత్ సరఫరా లో కలుగుతుందని కొల్చారం విద్యుత్ ఏఈ హైమద్ ఆలీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అంశాన్నిపల్లి, కొల్చారం ,రంగంపేట్ ,పైతర విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# క్రీడోత్సవాలకు ఎయిర్ ఫోర్స్ అకాడమీ అధికారులకు ఆహ్వానం



గుమ్మడిదల, జనవరి 7 (సిరి న్యూస్): సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే క్రీడోత్సహాలకు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ అధికారులను ట్రస్ట్ సభ్యులు ఆహ్వానించారు. ఈనెల 11, 12, 13 తేదీలలో గుమ్మడిదలలో జరిగే వాలీబాల్, కబడ్డీ పోటీలకు హాజరుకావాలని దుండిగల్ ఎయిర్ ఫోర్స్ ఎండ బ్ల్యూ ఓ రిషి పాల్ ను జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎలుక కృష్ణ, సి జి ఆర్ ట్రస్ట్ సభ్యులు సూర్యనారాయణ, సత్యనారాయణలు బుధవారం ఆహ్వానించారు. అదేవిధంగా ఎయిర్ ఫోర్స్ అకాడమీ నుండి క్రీడాకారులను పాల్గొనే విధంగా ఉండాలని కోరారు.

# 14న అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు

సదాశివపేట. జనవరి 7 (సిరి న్యూస్): సదాశివపేటలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 14వ తేదీ నాడు అయ్యప్ప స్వామి స్వర్ణ ఆభరణాల ఊరేగింపు సందర్భంగా మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు గోనే శంకర్, ఉపాధ్యక్షులు సుధాకర్ ఆర్ఐ, పెద్ద గౌడ్ నరసింహ గౌడ్, జయ రాములు గౌడ్ అయ్యప్ప, నాగారం రాము సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

